బీజేపీకి చిత్తశుద్ధి ఉంటే నిధులు తీసుకురావాలి

స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

స్టేషన్ ఘన్‌పూర్, నవంబర్ 8 : బీజేపీ నాయకులకు రాష్ట్రంపై ఏమాత్రం చిత్త శుద్ధి ఉన్నా కేంద్రం నుంచి రూ. 50 వేల కోట్లను గ్రాంట్‌గా తీసుకురావాలని ఎమ్మెల్యే కడియం శ్రీహరి డిమాండ్ చేశారు. శుక్రవారం డివిజన్ కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రస్థానంలో నిలిపేందుకు సీఎం రేవంత్‌రెడ్డి కృషి చేస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా అభివృద్ధి, సంక్షేమ పథకాలు కొనసాగిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. వరంగల్ ఎంపీ కడియం కావ్య మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో సీఎం రేవంత్‌రెడ్డి ఐదు అమలు చేస్తున్నారని తెలిపారు. ప్రజల సమస్యలను నేరుగా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తామన్నారు. వరంగల్ ప్రజల దశాబ్దాల కల నెరవేరబోతున్నదని, రైల్వే కోచ్ ఫ్యాక్టరీతో పాటు మామునూరు ఎయిర్‌పోర్టు త్వరలోనే అందుబాటులోకి రానుందని ఆమె వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న కులగణన సర్వే దేశానికి రోల్ మోడల్‌గా నిలుస్తుందన్నారు.

ఎన్యుమరేటర్లకు ప్రజలు సహకరించాలి

నర్మెట, నవంబర్ 8: సమగ్ర కుటుంబ సర్వే కోసం ఇంటింటికీ వచ్చే ఎన్యుమరేటర్లకు ప్రజలు పూర్తి వివరాలు అందించి సహకరించాలని తహసీల్దార్ కేవీ రామానుజాచారి అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎన్యూమరేర్లు అడిగే సమాచారాన్ని ప్రజలు అందించాలని ఆయన కోరారు. ప్రభుత్వ ఆదేశలకను గుణంగా సర్వేను విజయవంతం చేయాలని సూచించారు.

ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్‌కు శుభాకాంక్షలు

సుజాతకు కృతజ్ఞతలు తెలుపుతున్న శివకుమార్

రఘునాథపల్లి, నవంబర్ 8: ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కాల్వ సుజాతను మండలంలోని ఆర్యవైశ్యులు శుక్రవారం హైదరాబాద్‌లో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు పోకల శివకుమార్ నేతృత్వంలో ఆమెను సత్కరించారు. మండలంలోని ఆర్యవైశ్యుల సమస్యలను పరిష్కరించాలని సుజాతను కోరగా సానుకూలంగా స్పందించినట్లు శివకుమార్ తెలిపారు. ఈ కార్య క్రమంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కూరెళ్ల ఉపేందర్, జిల్లా కార్యదర్శులు శ్యాంశెట్టి శంకరయ్య, బచ్చు శ్రీనివాస్, జోనల్ చైర్మన్ తుమ్మలపల్లి సోమేశ్వర్, పట్టణ కార్యదర్శి పడకండి రవీందర్, లగిశెట్టి లింగయ్య పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఎల్‌వోసీ అందజేత

ఎల్‌వోసిని అందిస్తున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి

స్టేషన్ ఘన్‌పూర్, నవంబర్ 8 : మండలంలోని నమిలిగొండకు చెందిన కళ్లెం సారమ్మ గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్న నేపథ్యంలో ఆపరేషన్ నిమిత్తం రూ. 2.5 లక్షల ఎల్‌వోసీని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అందించారు. శుక్రవారం హనుమకొండలోని ఎమ్మెల్యే నివాసంలో నమిలిగొండ మాజీ ఎంపీటీసీ పురమాని రజాక్ యాదవ్ ఆధ్వర్యంలో సారమ్మ కుమారుడు అయ్యప్పకు చెక్కును అందించారు. నియోజకవర్గ ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని, ఎవరికి ఏ అవసరం ఉన్నా నేరుగా తనను కలువాలని కడియం అన్నారు.

మార్కండేయ ఆలయ ప్రారంభానికి ఆహ్వానం

చిల్పూరు, నవంబర్ 8 : మండలంలోని చిన్నపెండ్యాలలో ఈ నెల 16, 17, 18 తేదీల్లో మార్కండేయ స్వామి ఆలయ ప్రారంభోత్సవంతో పాటు విగ్రహ ప్రతిష్ఠాపనకు మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్యను ఉత్సవ కమిటీ సభ్యులు ఆహ్వానించారు. ఈ మేరకు శుక్రవారం ఉత్సక కమిటీ సభ్యులు పేరాల రాజమౌళి, బత్తుల రాజన్‌బాబు, రేరాల చంద్రమౌళి, పేరాల పెద్ద కుమారస్వామి, మంద రాజమౌళి తదితరులు ఆహ్వాన పత్రికను అందించారు. ఈ కార్యక్రమంలో వడ్డేపల్లి యుగంధర్, మంద రాజు, కనుకుంట్ల నారాయణ, వేముల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఐజాక్

బచ్చన్నపేట, నవంబర్ 8: మండలంలోని ఇటుకాలపల్లిలో స్కూల్ అసిస్టెంట్‌గా విధులు నిర్వర్తిస్తున్న ఎస్ ఐజాక్‌ను ఎస్సీ, ఎస్సీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియమించారు. ఈ మేరకు సంఘః రాష్ట్ర అధ్యక్షుడు శాగ కైలాసం శుక్రవారం ఉత్తర్వులు జారీచేశారు. ఈ సందర్భంగా ఐజాక్ మాట్లాడుతూ తన పై నమ్మకంతో బాధ్యతలు కేటాయించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కరం కోసం కృషి చేస్తానని తెలిపారు.

క్రీడాకారులకు ప్రోత్సాహం అందించాలి

రఘునాథపల్లి, నవంబర్ 8: తెలంగాణ ఒలంపిక్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ జగదీశ్‌యాదవ్‌ను జిల్లా కబడ్డీ అసోసియేషన్, సైక్లింగ్ అసోసియేషన్ అధ్యక్షులు, మాజీ ఎంపీపీ వై కుమార్‌గౌడ్ శుక్రవారం హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లాలోని క్రీడాకారులను ప్రోత్సహించేందుకు సహకారం అందించాలని జగదీష్‌యాదవ్‌ను కోరగా సానుకూలంగా స్పందించారని కుమార్‌గౌడ్ తెలిపారు. బండి కుమార్‌గౌడ్, దుబ్బాక హరీశ్, బాల్నే పరశురాములు, ముప్పిడి సాంబ, మార్కాల మహేందర్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
WANTED HELPERS
jobs Apply Now!
★ హైదరాబాద్ నందు 5 స్టార్ హోటల్‌లో పని చేయుటకు ''హెల్పర్లు'' కావలెను. 12 గంటల డ్యూటీ, 18,000/- జీతం, రూమ్+ఫుడ్ ఫ్రీ. వయస్సు: 18-30 సం॥లు.
No Consultency, Direct Job. Contact: 9885283513.
NT-335863_All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

సీపీఎం మండల కార్యదర్శిగా నరేందర్

జనగామ రూరల్, నవంబర్ 8 : సీపీఎం జనగామ మండల కార్యదర్శిగా మరిగడికి చెందిన బోడ నరేందర్ మరోసారి ఎన్నికయ్యారు. ఈనెల 6న ఎర్రగొల్లపహాడ్‌లో పార్టీ మండల మహాసభ జరిగింది. 13 మంది సభ్యులతో కుడిన కమిటీని ప్రకటించారు. నరేందర్ మాట్లాడుతూ ప్రజాసమస్యల పరిష్కారానికి, ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేదలకు అందేలా పోరాటం చేస్తానని పేర్కొన్నారు.

ఇంటర్ విద్యార్థి ఆత్మహత్య

స్టేషన్ ఘన్‌పూర్, నవంబర్ 8 : మనస్తాపంతో ఇంటర్ విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మండలంలోని చాగల్‌లో శుక్రవారం జరిగింది. సీఐ జీ వేణు తెలిపిన వివరాల ప్రకారం.. చాగల్‌కు చెందిన పసునూరి వేణుగోపాల్ కుమారుడు సాయికిరణ్ (17) హనుమకొండలోని ఓ ప్రైవేట్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. తనను వేరే కళాశాలలో చేర్పించాలని సాయికిరణ్ పలుమార్లు తండ్రిని కోరగా వాయిదా వేశాడు. దీంతో మనస్తాపానికి గురైన సాయికిరణ్ శుక్రవారం ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు సీఐ వేణు తెలిపారు.

పకడ్బందీగా సమగ్ర కుటుంబ సర్వే చేపట్టాలి

- సమాచార పత్రాలను భద్రపర్చాలి
- ఉమ్మడి వరంగల్ జిల్లా నోడల్ అధికారి వినయ్‌కృష్ణారెడ్డి


కలెక్టరేట్‌లో జరిగిన సమీక్షలో మాట్లాడుతున్న వినయ్ కృష్ణారెడ్డి.

జనగామ చౌరస్తా, నవంబర్ 8 : సమగ్ర కుటుంబ సర్వేను పకడ్బందీగా చేపట్టాలని ఉమ్మడి వరంగల్ జిల్లా నోడల్ అధికారి టీ వినయ్‌కృష్ణారెడ్డి అన్నారు. సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే, రైతుల నుంచి ధాన్యం కొనుగోలుపై శుక్రవారం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా, అదనపు కలెక్టర్లు పింకేశ్‌కుమార్, రోహిత్ సింగ్‌తో ఆయన సమీక్ష నిర్వహించారు. వినయ్‌కృష్ణారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి సర్వేలో భాగంగా జిల్లాలో ప్రతి కుటుంబ సభ్యుడి వివరాలు సేకరించాలన్నారు. మండల, గ్రా మ, బ్లాక్‌ల వారీగా కుటుంబాల జాబితాను రూపొందించుకోవాలని కోరారు. ఎన్యూమరేటర్లు సేకరించిన సమాచారాన్ని ఆన్‌లైన్‌లో తప్పులు లేకుండా నమోదు చేయాలని ఆదేశించారు. సమాచార పత్రాలను జాగ్రత్తగా భద్రపర్చాలని, డాటా ఎంట్రీ చేసే విధానాన్ని సూపర్‌వైజర్లు పరిశీలించాలన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని వినయ్‌కృష్ణారెడ్డి సూచించారు. ప్రతిరోజూ కొనుగోలు కేంద్రాలను ఆర్డీవోలు, తహసీల్దార్లు పర్యవేక్షించాలన్నారు. ప్రతీ రైస్ మిల్లుకు పర్యవేక్షణ అధికారిని నియమించాలని ఆయన ఆదేశించారు. ధాన్యం కొనుగోలు డబ్బులను రైతులకు సకాలంలో చెల్లించాలని సూచించారు. అనంతరం జిల్లా కేంద్రంలోని 3వ వార్డులో జరుగుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్‌తో కలిసి వినయ్ కృష్ణారెడ్డి పరిశీలించి, పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో మాధురి షా, ఆర్డీవో గోపీరామ్, జిల్లా మార్కెటింగ్ అధికారి నరేంద్ర, వ్యవసాయ అధికారి రామారావు నాయక్, డీఆర్డీవో వసంత, పౌరసరఫరాల అధికారి సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం తరలింపును వేగవంతం చేయాలి

కోమల్లలో రైతులతో మాట్లాడుతున్న వినయ్‌కృష్ణారెడ్డి

రఘునాథపల్లి, నవంబర్ 8 : కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని మిల్లులకు తరలించడంలో వేగం పెంచాలని ఉమ్మడి వరంగల్ జిల్లా నోడల్ ఆఫీసర్ వినయ్‌కృష్ణారెడ్డి అన్నారు. మండలంలోని కోమల్లలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ఆయన సందర్శించి రైతులతో మాట్లాడారు. సీరియల్ ప్ర కారం కాంటాలు వేసి ధాన్యాన్ని తరలించాలన్నా రు. వడ్లు తూర్పాల పట్టి తాలు లేకుండా చూడాలని, 17 శాతం తేమ ఉన్న ధాన్యానికి గన్ని సం చు లు అందించి రైతుల పేర్లు నమోదు చేయాలని సూచించారు. ధాన్యం కొనుగోలు అనంతరం 24 గంటల్లో రైతు ఖాతాల్లో డబ్బులు జమయ్యేలా నిర్వాహకులు శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఏ గ్రేడ్ క్వింటాలుకు రూ. 2320, కామన్ గ్రేడ్ రూ. 2300 మద్దతు ధరను పొందాలన్నా రు. అదనపు కలెక్టర్ పింకేశ్‌కుమార్, తహసీల్దార్ మోహ్సిన్, ఐకేపీ ఏపీఎం సారయ్య, సీసీ రిణావతి, రైతులు మంకెన అన్నపురెడ్డి, రాజిరెడ్డి, చంద్రయ్య, రోహిణి, తాళ్లపల్లి సువార్త బొల్లపల్లి వెంకటస్వామి, అరుణ్ పాల్గొ న్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుపై అధికారుల సంతృప్తి

కేంద్ర బృందం ప్రతినిధులను సన్మానిస్తున్న షేక్‌రిజ్వాన్‌బాషా

జనగామ చౌరస్తా, నవంబర్ 8 : కేంద్ర ప్రభుత్వ పథకాలు జిల్లాలో అమలవుతున్న తీరును పరిశీలించడానికి కేరళలోని తిరువనంతపురం డైరెక్టర్ సెంటర్ ఫర్ రూరల్ మేనేజ్‌మెంట్ అండ్ డెవెలప్‌మెంట్ నుంచి వచ్చిన జాతీయ స్థాయి పర్యవేక్షణ బృందం పర్యటన ముగిసింది. గత 10 రోజులుగా జుబేద్ కివీస్, జన్సి లారెన్స్‌తో కూడిన బృందం జనగామ, స్టేషన్ ఘన్‌పూర్, దేవరుప్పుల, కొడకండ్ల మండలాల్లో ఎంపిక చేసిన 10 గ్రామాలను సందర్శించింది. శుక్రవారం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషాతో పర్యవేక్షణ బృందం ప్రతినిధులు సమావేశమయ్యారు. కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు తీరు జిల్లాలో సజావుగా కొనసాగుతున్నదని వివరించారు. అనంతరం పర్యవేక్షణ బృందం ప్రతినిధులను కలెక్టర్ రిజ్వాన్ బాషా ఘనంగా సన్మానించి మెమొంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్, డీఆర్డీవో వసంత తదితరులు పాల్గొన్నారు.

ఉచిత పశువైద్య శిబిరం

పాలకుర్తి, నవంబర్ 8: మండలంలోని దర్దేపల్లి శివారు గూడొల్లగూడెంలో శుక్రవారం పశువైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా పశు వైద్యాధికారి దేవిరెడ్డి ఆశోక్‌రెడ్డి మాట్లాడుతూ పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశామన్నారు. శిబిరానికి 112 పశువులు రాగా 56 పశువులకు వైద్యపరీక్షలు నిర్వహించమన్నారు. దూడలకు నట్టల నివారణ మందులు వేశామన్నారు. ఆరు గేదెలకు కృత్రిమ గర్భధారణ పరీక్షలు, 18 పశువులకు గర్భకోశవ్యాధి నివారణ చికిత్స చేశామన్నారు. మూగ జీవాల ఆరోగ్యంపై దృష్టి పెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో జేవీఏ శివప్రసాద్, వై రాజేశ్వర్‌రావు, చిక్కుడు సమ్మయ్య, రాగిరి సమ్మయ్య, మధు మోహన్, పాషా, రజిత, ఆంజనేయులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ప్రసాద్

స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలి

పాలకుర్తి, నవంబర్ 8: రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఎస్పీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలని ఆ పార్టీ పాలకుర్తి నియోజక వర్గ అధ్యక్షుడు ఈదూనూరి ప్రసాద్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని సోమేశ్వర ఫంక్షన్ హాల్‌లో బీఎస్పీ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ప్రసాద్ మాట్లాడుతూ పేదల సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాపాక శ్రీశైలం, బండిపెల్లి యాదగిరి, శ్రీకాంత్, మంగళంపల్లి శ్రీకాంత్, కిరణ్, రమేశ్, కృష్ణ, పరశురాములు పాల్గొన్నారు.

సన్న, దొడ్డు వడ్ల కొనుగోలుకు వేర్వేరు కేంద్రాలుండాలి

గూడూరులోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్, అధికారులు

పాలకుర్తి, నవంబర్ 8: రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసే ధాన్యం కోనుగోలు కేంద్రాల్లో సన్నరకం, దొడ్డు రకం వడ్లకు వేర్వేరుగా కేంద్రాలను ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ సూచించారు. శుక్రవారం మండలంలోని గూడూరు, ఈరవెన్ను, శాతాపురంలో ఎఫ్‌ఎస్‌సీఎస్, పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా రోహిత్‌సింగ్ మాట్లాడుతూ రైతులు ధాన్యాన్ని అరబోసిన తర్వాతే కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలన్నారు. తేమ ఉన్న సన్న రకం ధాన్యాన్ని ముందుగా తరలించాలని నిర్వాహకులకు సూచించారు. సన్న రకం ధాన్యాన్ని ప్రోత్సాహించేందుకు క్వింటాలుకు రూ. 500 బోనస్ ఇస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రతి కోనుగోలు కేంద్రంలో మూమెంట్ రిజిష్టర్, కేంద్రం నిర్వహణ పనీతీరు నమోదు చేయాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లోనే రైతులకు మద్దతు ధర లభిస్తుందన్నారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని మధ్య దళారులు విక్రయిస్తే కేసులు తప్పవని హెచ్చరించారు. నిర్వాహకులు నిబంధనలు పాటించాలని రోహిత్ సింగ్ స్పష్టం చేశారు. ఆయన వెంట ఎఫ్‌ఎస్‌సీఎస్ బ్యాంక్ చైర్మన్ బొబ్బల అశోక్‌రెడ్డి, గోనె మైసిరెడ్డి, ఎండీ కేతిరెడ్డి సత్యనారాయణరెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్, డీటీ దేవానాయక్, ఏఈవో కీర్తిస్నేహ, వేల్పుల వేణు, రణధీర్ ఉన్నారు.

విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యం, నైపుణ్యంపై మాక్‌టెస్ట్

మాక్ టెస్ట్‌ను పరిశీలిస్తున్న కాంప్లెక్స్ హెచ్‌ఎం సంపత్

స్టేషన్ ఘన్‌పూర్, నవంబర్ 8 : మండల కేంద్రంలోని పలు పాఠశాలల్లో శుక్రవారం నిర్వహించిన నేషనల్ అచీవ్‌మెంట్ సర్వే మాక్ టెస్ట్‌ను స్కూల్ కాంప్లెక్స్ హెచ్‌ఎం సంపత్ పరిశీలించారు. ఒయాసిస్, శ్రీతేజస్, సేయింట్ మేరిస్, ఇంద్రనగర్ ప్రాథమిక పాఠశాలలో మాక్ టెస్ట్ జరిగింది. ఈ సందర్భంగా సంపత్ మాట్లాడుతూ జాతీయ స్థాయిలో నిర్వహించే సర్వే విద్యార్థుల్లో అభ్యసన నైపుణ్యాలు, అవగాహన సామర్థ్యాలను వెల్లడిస్తుందన్నారు. జిల్లా కలెక్టర్, డీఈవో సూచనలతో జాతీయ స్థాయిలో జనగామ జిల్లా ముందు వరసలో ఉండేలా మండలంలోని ప్రతి పాఠశాల ఉపాధ్యాయులు కృషి చేయాలని ఆయన కోరారు. ఇందుకనుగుణంగా బోధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సతీశ్‌రెడ్డి, సంజీయ్ రెడ్డి, షైని, రాజు, ఎమ్మార్సీ గిరి తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి పరామర్శ

చిల్పూరు, నవంబర్ 8 : మండలంలోని చిన్నపెండ్యాలకు చెందిన శాగ కొమురమ్మ(75) అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న సర్పంచ్‌ల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు మామిడాల లింగారెడ్డి, అంబేద్కర్ యువజన సంఘల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇల్లందుల సుదర్శన్ మృతదేహాన్ని సందర్శించారు. పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు. కొమురమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో శాగ యాకయ్య, దారం వెంకటయ్య, శాగ కొమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి బాల్‌బ్యాడ్మింటన్ పోటీలకు వైష్ణవి ఎంపిక

స్టేషన్ ఘన్‌పూర్, నవంబర్ 8 : రాష్ట్ర స్థాయి బాల్‌బ్యాడ్మింటన్ పోటీలకు డివిజన్ కేంద్రానికి చెందిన పొన్న వైష్ణవి ఎంపికైంది. దీనికి సంబంధించిన వివరాలను బాల్‌బ్యాడ్మింటన్ అసోసియేషన్ జనరల్ సెక్రటరి బీ వీరన్న, వైస్ ప్రెసిడెంట్ నీరటి ప్రభాకర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పొన్న వైష్ణవి కాజీపేటలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో పదో తరగతి చదువుతోంది. ఈ నెల 3న హనుమకొండలోని జేఎన్ స్టేడియంలో ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు వారు తెలిపారు. ఈ నెల 9, 10 తేదీల్లో హన్మకొండలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొననున్నట్లు వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

పేదలకు ఉచిత న్యాయసహాయం అందించడమే ధ్యేయం

జనగామలో నిర్వహించిన ర్యాలీలో జడ్జి రవీంద్రశర్మ

జనగామ చౌరస్తా, నవంబర్ 8 : పేదలకు ఉచిత న్యాయ సహాయం అందించడమే ధ్యేయమని న్యాయ సేవాధికార సంస్థ జిల్లా చైన్మన్, జడ్జి డీ రవీంద్రశర్మ అన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం లీగల్ సర్వీస్ డే వేడుకలను నిర్వహించారు. జిల్లా కోర్టు ప్రాంగణం నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు న్యాయవాదులు, విద్యార్థులతో కలిసి న్యాయ సేవాధికార సంస్థ జిల్లా చైన్మన్, జడ్జి డీ రవీంద్రశర్మ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు ఉచిత న్యాయం అందించాలనే ఉద్దేశంతో లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు, మహిళలు, పిల్లలు, వృద్ధులు, అన్ని వర్గాలకు సంబంధించిన ప్రజలందరికీ న్యాయపరమైన అంశాలు, చట్టాలపై అవగాహన కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం లీగల్ సర్వీస్ డే వేడుకలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం స్థానిక శ్రీఅరబిందో హైస్కూల్లో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జీ సీ విక్రమ్ ఆధ్వర్యంలో 'లీగల్ అవేర్‌నెస్' ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి సుచరిత, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి శశి, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ చంద్రరుషి, ఏసీపీ పార్థసారథి, సీఐ దామోదర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సరస్వతీమాత ఆలయ అభివృద్ధికి కృషి

ఆర్చికి భూమి పూజలో ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యే శ్రీహరి

ఆర్చి నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యే శ్రీహరి

చిల్పూరు, నవంబర్ 8 : మండలంలోని తీగల తండా శివారులోని సరస్వతీమాత ఆలయ అభివృద్ధికి తమవంతు సహకారం అందిస్తామని వరంగల్ ఎంపీ కడియం కావ్య, స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే శ్రీహరి అన్నారు. శుక్రవారం తీగలతండా లో దాతల సహకారంతో చేపట్టిన ఆలయ ఆర్చి నిర్మాణానికి శుక్రవారం వారు భూమి పూజ చేశారు. అనంతరం సోమలింగేశ్వర, సరస్వతి దేవి ఆలయంలో కావ్య, శ్రీహరి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం రామగిరి సోమలక్ష్మి-సోమలింగంచారి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఎంపీ, ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రెండో బాసర సరస్వతి ఆలయం ఇక్కడ ఉండడం గర్వకారణమని పేర్కొన్నారు. వరంగల్ ఎంపీ నిధుల నుండి ఆలయం వద్ద ఐమాక్స్ లైట్స్ ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. ఎమ్మెల్యే కడియం మాట్లాడుతూ వాగులో చెక్‌డ్యాము, భక్తుల సౌకర్యార్థం స్నానపు గదులు, డబుల్ రోడ్డు, ఆలయం వరకు లైటింగ్ ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం భక్తులకు నిత్యాన్నదానం కోసం ఎమ్మెల్యే, ఎంపీతోపాటు పలువురు రూ.లక్ష చొప్పున విరాళం అందించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం రాష్ట్ర సహా య కార్యదర్శి గజ్జెల దామోదర్, చిల్పూరు ఆలయ మాజీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, సర్పంచ్‌ల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు మామిడాల లింగారెడ్డి, మాజీ ఎంపీటీసీ తాళ్లపల్లి సంపత్‌కుమార్, మాజీ సర్పంచ్‌లు తాళ్లపల్లి సమ్మయ్య, లక్ష్మీతాకూర్, ఎదునూరి రవీందర్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గడ్డమీది సురేశ్, ఇల్లందుల యాదగిరి, నాయకులు పోలెపల్లి రంజిత్‌రెడ్డి, బొమిశెట్టి బాలరాజు, మాల్లరెడ్డి, రంగు రమేశ్, రవీందర్ రెడ్డి, నీల రాజు, తాళ్లపల్లి రాజు పాల్గొన్నారు.

వార్షికోత్సవంలో బంగారం తీసుకున్న సభ్యులు

పొదుపుతోనే ఆర్థికాభివృద్ధి సాధ్యం

నర్మెట, నవంబర్ 8: పొదుపుతోనే ఆర్థికంగా అభివృద్ధి చెందొచ్చని గణేశ్ ఆటో యూనియన్ అ ధ్యక్షుడు కల్యాణం రాజు అన్నారు. మండలంలోని వెల్దండలో గణేష్ ఆటో యూనియన్ సభ్యుల పరపతి సంఘం ఐదో వార్షికోత్సవ సమావేశం శుక్రవారం జరిగింది. 25 మంది సభ్యులతో ఐదేళ్లలో రూ.13 లక్షలను పొదుపు చేసినట్లు ఈ సందర్భంగా కల్యాణం రాజు వెల్లడించారు. ఈ నేపథ్యంలో ఒక్కో సభ్యుడికి 2.5 గ్రాముల బంగారాన్ని అందించినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు గూటం బాబురావు, కోశాధికారి నీల వెంకటేశ్, సలహాదారులు కాసర్ల సిద్దిమల్లయ్య, కల్యాణం కనుకయ్య, స్వామి, పుట్ట వెంకటేశ్, లింగాల పరశురాము లు, గుండెల్లి అంజనేయులు, నీల నరేశ్, కాసర్ల రాజు, గూటం పరమేశ్, అంజనేయులు, పులిగిల్ల ప్రశాంత్, కర్ణాకర్, మల్లేశం, స్వామి పాల్గ